క్లుప్తంగా

శ్రీగిరిలో నేత్రపర్వంగా వసంతోత్సవం

- భక్తి సంకీర్తనలతో అలరించిన ఫణిదీప్తి బృందం



స్నపన తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చకులు

ఒంగోలు మెట్రో: స్థానిక శ్రీగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో పరాంకుశం సీతారామా చార్యుల బృందం ఆధ్వర్యంలో వసంతోత్సవం కార్యక్రమాన్ని శనివారం నేత్రపర్వంగా నిర్వహించారు. వేద పండితులు, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఉదయం ఆరు గంటలకు శ్రీవారికి సుప్రభాతసేవ, పది గంటలకు సహస్ర నామార్చన, విశేష స్నపన తిరుమంజనం, సాయంత్రం ఆరు గంటలకు వసంతోత్సవం, ఊంజల సేవ కార్యక్రమాలను వైఖానస ఆగమశాస్త్ర ప్రకారం శోభాయమానంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీగిరి శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని పులకితగాత్రులయ్యారు. ప్రముఖ సంగీత విద్వాంసురాలు బొల్లాపల్లి వెంకట ఫణిదీప్తి సంగీత కచేరీతో పాటు ఫణిదీప్తి బృందం ఆలపించిన కీర్తనలు భక్తులను అలరించాయి. శ్రీగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్పపర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్యనిర్వహణ ధర్మకర్త సీవీ రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు లక్ష్మీకుమారి, ఆలూరు వెంకటేశ్వరరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వైఎస్సార్‌ సీపీలోకి వలసల వెల్లువ

- ఒంగోలు 48వ డివిజన్‌ నుంచి చేరిన 171 కుటుంబాలు
- స్థానిక కార్పొరేటర్‌పై అసంతృప్తితో ఇన్నాళ్లూ టీడీపీలోనే ఉన్నామని వెల్లడి
- ఆయన పార్టీ మారడంతో సొంతగూటికి వచ్చామంటూ ఆనందం
- వైఎస్సార్‌ సీపీ కండువాలు వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



ఎమ్మెల్యే బాలినేని సమక్షంలో వైఎస్సార్‌ సీపీలో చేరుతున్న 48వ డివిజన్‌కు చెందిన 171 కుటుంబాలు

ఒంగోలు: నగరంలోని 48వ డివిజన్‌ నుంచి సంచారజాతులకు చెందిన 171 కుటుంబాలు శనివారం స్థానిక బాలినేని నివాసానికి చేరుకుని ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌ సీపీలో చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము 2019 ఎన్నికల సమయంలో వైఎస్సార్‌ సీపీలోనే ఉన్నామన్నారు. కానీ, ఒంగోలు కార్పొరేషన్‌ ఎన్నికల అనంతరం కార్పొరేటర్‌ వైఖరి తమను తీవ్రంగా బాధించిందన్నారు. స్థానిక కార్పొరేటర్‌ చర్యల కారణంగా తాము మానసికంగా తీవ్ర క్షోభకు గురై అయిష్టంగానే టీడీపీలో కొనసాగుతూ ఉన్నామన్నారు. కానీ, తాజాగా ఆ కార్పొరేటర్‌ వైఎస్సార్‌ సీపీ నుంచి టీడీపీలోకి మారడంతో తాము తమ సొంతగూటికి చేరుకునేందుకు స్వచ్ఛందంగా వచ్చామన్నారు. ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి వారందరికీ వైఎస్సార్‌ సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ మీ సమస్య తొలగినందుకు సంతోషంగా ఉందని వారితో అన్నారు. వైఎస్సార్‌ సీపీ గెలుపునకు కృషిచేయాలని కోరారు. తప్పకుండా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వైఎస్సార్‌ సీపీ జిల్లా అధికార ప్రతినిధి కావాటి రవికుమార్, నాయకులు బాకా శివారెడ్డి, బాకా రమేష్‌ రెడ్డి, యరజర్ల రమేష్, మున్నంగి రవీంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, మేడగం కృష్ణారెడ్డి, దద్దాల రమేష్‌ నేతృత్వంలో వీరు వైఎస్సార్‌ సీపీలో చేరారు. దీనిపై నాయకులు మాట్లాడుతూ 48వ డివిజన్‌కు పట్టిన పీడ విరగడైందని, ఆ డివిజన్‌ కార్పొరేటర్‌ టీడీపీలోకి వెళ్లిన గంటల వ్యవధిలోనే 171 కుటుంబాలు వైఎస్సార్‌ సీపీలో చేరడం అక్కడ నెలకొన్న పరిస్థితులను తెలియజేస్తుందని అన్నారు.

వాసన్నకే మా మద్దతు...

నగరంలోని 42 హమాలీ గ్రూపుల నాయకులు పేదలకు అండగా ఉండే వాసన్నకే తమ మద్దతు అని నగరంలోని అన్ని ప్రాంతాల ముఠా కూలీల గ్రూపులకు చెందిన 42 మంది నాయకులు తెలిపారు. శనివారం వారంతా బాలినేని నివాసానికి చేరుకుని వైఎస్సార్‌ సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి స్వయంగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికలు పెత్తందారులకు, పేదలకు మధ్య జరుగుతున్న యుద్ధంలానే ఉన్నాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో తామంతా సంతోషంగా ఉన్నామని, అనేక సంక్షేమ పథకాలు అందుకుంటున్నామని తెలిపారు. ఇటీవల జరుగుతున్న రాజకీయ పరిణామాలు తమను తీవ్రంగా కలచివేశాయన్నారు. ఇటువంటి పరిస్థితులలో పేదల పక్షపాతి అయిన జగన్‌ ప్రభుత్వానికి అండగా నిలవాలని భావించామన్నారు. అందుకోసం ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించుకోవడం ద్వారా అభివృద్ధిని వేగవంతం చేసుకోగలుగుతామనే నమ్మకంతో పార్టీలో చేరామన్నారు. చాంబర్‌ ఆఫ్‌ కామర్స్‌ నగర అధ్యక్షుడు తడవర్తి వాసు మాట్లాడుతూ 42 గ్రూపులకు చెందిన వీరి కుటుంబాలలో దాదాపు 2 వేల ఓట్లు ఉన్నాయని, వీరంతా వైఎస్సార్‌ సీపీ వైపు మొగ్గు చూపడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో శ్రీబాపూజీ మార్కెట్‌ కాంప్లెక్స్‌ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆర్‌ఎస్‌ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌ సీపీలో చేరుతున్న హమాలీ గ్రూపు నాయకులతో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

బాలినేనిని గెలిపించండి..

అభివృద్ధికి సహకరించండి



ఒంగోలు 22వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న బాలినేని శ్రీకావ్య

- బాలినేని శ్రీకావ్య పిలుపు
- ఒంగోలు 22వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం

ఒంగోలు: ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి, వైఎస్సార్‌ సీపీ ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించి ఒంగోలు అభివృద్ధికి సహకరించాలని, ఆరోసారి గెలిచి సిక్సర్‌ కొట్టే అవకాశం ఇవ్వాలని ఆయన కోడలు బాలినేని శ్రీకావ్య ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నగరంలోని 22వ డివిజన్‌లో శనివారం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకావ్య మాట్లాడుతూ డివిజన్‌లో బాలినేని సహకారంతో కార్పొరేటర్‌ కారంశెట్టి రామపుష్పలత కిరణ్‌కుమార్‌ సుమారు రూ.5 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశారని తెలిపారు. ఆర్యవైశ్యులకు ఆరామక్షేత్రం ఏర్పాటు చేశారని, రోడ్లు వెడల్పు చేశారని, లో ఓల్టేజీ సమస్య పరిష్కారానికి విద్యుత్‌ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని, తాగునీటి సమస్య తీర్చేందుకు పైపులైను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. డివిజన్‌లో ఇంకా అభివృద్ధి జరగాలంటే బాలినేని మళ్లీ గెలవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మే 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని, అందరూ ఫ్యాన్‌ గుర్తుకు ఓటేయాలని శ్రీకావ్య కోరారు. కార్యక్రమంలో కారంశెట్టి కిరణ్‌కుమార్, కుట్టుబోయిన కాళీయాదవ్, దాసరి కరుణాకర్, బొమ్మినేని మురళీకృష్ణ, జూటూరి శ్రీను, నక్కా రాజేష్, కుట్టుబోయిన శ్రీను, కుట్టుబోయిన కార్తీక్, కారంశెట్టి శివరామకృష్ణ, జొన్నలగడ్డ వంశీ, దండూరి దుర్గ, స్వామి, కాశీనాథ్, జమ్మలమడుగు సాయి, బి.సాయి, రామకృష్ణ, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను తనిఖీ చేసిన ఏపీడీ



ఉపాధి పనులను తనిఖీ చేస్తున్న ఏపీడీ వెంకటస్వామి

సంతనూతలపాడు (చీమకుర్తి): సంతనూతలపాడు మండలంలోని గురవారెడ్డిపాలెం గ్రామంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను డ్వామా ఒంగోలు క్లస్టర్‌ అసిస్టెంట్‌ ప్రాజెక్ట్‌ డైరెక్టర్‌ పాలేటి వెంకటస్వామి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పని చేయించి కూలీలకు రూ.300కు తగ్గకుండా వేతనం అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేయాలని, ఓఆర్‌ఎస్‌ ప్యాకెట్లు, మజ్జిగ అందజేయాలని సూచించారు. మెడికల్‌ కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని ఫీల్డ్‌ అసిస్టెంట్లకు సూచించారు. కార్యక్రమంలో డ్వామా ఏపీవో వాసంతి, టీఏలు, ఎఫ్‌ఏలు, మేట్లు పాల్గొన్నారు.

మలేరియా నిర్మూలనకు చర్యలు చేపట్టాలి

- ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ సురేష్‌కుమార్‌



సమీక్షిస్తున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ సురేష్‌కుమార్‌

ఒంగోలు టౌన్‌: జిల్లా వ్యాప్తంగా మలేరియా నిర్మూలనకు వైద్యారోగ్య సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ సురేష్‌కుమార్‌ ఆదేశించారు. శనివారం జిల్లా మలేరియా అధికారి కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలు, వార్డు స్థాయిలో ఇంటింటికీ తిరిగి మలేరియా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. మలేరియా లార్వాను గుర్తించి వంద శాతం నిర్మూలించాలని చెప్పారు. అన్ని మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి ఎబేట్‌ పిచికారీ చేయించాలని చెప్పారు. గ్రామాల్లో చెత్తను తొలగించి బ్లీచింగ్‌ కలిపిన గుల్ల ముగ్గును చల్లించాలని సూచించారు. మలేరియా దోమల పుట్టుకకు కారణమైన నీటి నిల్వలను తొలగించాలని, సమాజ భాగస్వామ్యంతోనే ఇది పూర్తిగా సాధ్యమవుతుందని అన్నారు. ప్రాథమిక వైద్యశాలలో పనిచేస్తున్న ల్యాబ్‌ టెక్నీషియన్లు నూరు శాతం మలేరియా, టీబీ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. చికిత్స కోసం వైద్యశాలకు వచ్చే రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని చెప్పారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్‌ పద్ధతిలో పనిచేస్తున్న వైద్య సిబ్బందిని రెగ్యులర్‌ చేయడం తెలిసిందే. వారిని డాక్టర్‌ సురేష్‌కుమార్‌ అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్‌ మాధవీలత, డాక్టర్‌ మానస తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం

- ఒంగోలు 14వ డివిజన్‌లో బాలినేని సోదరి రేవతి, బావ డాక్టర్‌ రజనీ ఎన్నికల ప్రచారం





ఒంగోలు 14వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న బాలినేని బావ డాక్టర్‌ రజనీ, సోదరి రేవతి

ఒంగోలు సిటీ: ఇంటింటికీ ప్రభుత్వ పథకాలందించి సంక్షేమ ప్రదాతగా నిలిచిన సీఎం వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సోదరి రేవతి, బావ డాక్టర్‌ రజనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒంగోలు నగరంలోని 14వ డివిజన్‌ పరిధిలో గల సంతపేట నాటు బాబూరావు పార్కు వద్ద నుంచి మహిళలతో మమేకం–స్త్రీశక్తితో శచీదేవి కార్యక్రమంలో భాగంగా శనివారం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవతి, రజనీ మాట్లాడుతూ వైఎస్సార్‌ సీపీ ఫ్యాన్‌ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. మాట తప్పని మడమ తిప్పని నేత సీఎం వైఎస్‌ జగన్‌ అని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా సంక్షేమ పథకాలను అమలు చేసి తీరుతారని వివరించారు. ఇచ్చిన హామీలు అమలు చేసినట్లు చంద్రబాబు చరిత్రలోనే లేదని గుర్తు చేశారు. మంచి చేసిన జగనన్నకు అండగా నిలవాలన్నారు. పింఛన్ల పంపిణీకి వలంటీర్లను దూరం చేసి అవ్వాతాతలను బ్యాంకుల చుట్టూ తిప్పుతూ అవస్థలకు గురిచేసిన చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెబుదామన్నారు. ఒంగోలు నగరం అభివృద్ధి చెందాలంటే బాలినేనితోనే సాధ్యమన్నారు. 14వ డివిజన్‌లో రూ.35 లక్షలతో నాటుబాబూరావు పార్కును బాలినేని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అలాగే రూ.75 లక్షలతో కొత్తవాటర్‌ పైపులైన్, రూ.55 లక్షలతో డ్రైనేజీలు, రూ.35 లక్షలతో సిమెంట్‌ రోడ్లు, 234 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్‌ గంగాడ సుజాత, భాష్యం రమణమ్మ, మాధవి, ఝాన్సీ, జ్యోతి, వెంకటరత్నం, విజయలక్ష్మి, డివిజన్‌ కార్పొరేటరు మహ్మద్‌ ఇమ్రాన్‌ఖాన్, డివిజన్‌ అధ్యక్షుడు చావలి శివప్రసాద్, కన్వీనర్లు యు.శ్రీనివాసరావు, టి.వెంకటేష్, జి.ఫణికుమార్, ఈదర వాసు, పి.మదన్, కిరణ్, ఎస్‌కే షరీఫ్, అహ్మద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌ సీపీ మేనిఫెస్టోతో పేదలకు భరోసా...

ఈతముక్కల (కొత్తపట్నం): వైఎస్సార్‌ సీపీ మేనిఫెస్టోతో సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు భరోసా ఇచ్చారని జిల్లా అగ్రికల్చర్‌ అడ్వైజరీ బోర్డు చైర్మన్‌ ఆళ్ల రవీంద్రరెడ్డి వివరించారు. ఈతముక్కల గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రకాశ యానాది కాలనీ, సంజీవయ్య యానాదికాలనీ, వెంకటేశ్వర యానాది కాలనీలో ఇంటింటికి తిరిగి ఎస్టీలకు గత ఐదేళ్లలో సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించా కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రస్తుత ఎన్నికలకు సంబంధించి వైఎస్సార్‌ సీపీ విడుదల చేసిన మేనిఫెస్టో గురించి వివరించారు. 2019 మేనిఫెస్టోను సీఎం జగన్‌ పూర్తిగా అమలు చేశారని, 2024 ఎన్నికల మేనిఫెస్టోను కూడా అలాగే అమలు చేస్తారని హామీ ఇచ్చారు. ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్‌ గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాపట్ల నారాయణ, సచివాలయ కన్వీనర్లు తుమ్మ పుల్లయ్య, ఆర్.భాగ్యలక్ష్మి, నాయుడు గిరిస్వామి, మాకాని విమల, బి.వెంకటనారాయణ, స్వర్ణ సుబ్బారావు, సుమేను, అడిగోపుల రవి, మార్బూరి భాస్కర్‌రెడ్డి, కత్తి కామేశ్వరి, బ్రహ్మయ్య, కె.స్వాములు, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఒంగోలు 48వ డివిజన్‌లో...

ఒంగోలు సెంట్రల్‌: ఐదేళ్ల పాటు జనరంజక పాలన అందించిన సీఎం వైఎస్‌ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్‌ సీపీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగరంలోని 48వ డివిజన్‌ చంద్రయ్య నగర్‌ 10 వీధుల్లో శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌ సీపీ డివిజన్‌ ఇన్‌చార్జి శేషిరెడ్డి, కో ఆర్డినేటర్‌ నరేంద్రరెడ్డి, డివిజన్‌ అధ్యక్షుడు వీరభద్రరావు (వీరు), ఉన్నం జనార్దన్, మాధవ, హనుమా, నాగరాజు, బాదులు, వెంకటేష్, రాము, మధు, నాగేశ్వరరావు, సుధాకర్, రాఘవయ్య, జాజా శ్రీను, గురవారెడ్డి, స్టీఫెన్, జానీ, చిరంజీవి, కొప్పోలు వెంకటేశ్వర్లు, జ్యోతి, మాధవి, మల్లేశ్వరి, ఉషా, శేషమ్మ, అంజమ్మ, వాకా బ్రహ్మారెడ్డి, రామకృష్ణారెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కోవిడ్‌ సమయంలో ఎవరూ ఆదుకోనప్పుడు కూడా డీబీటీ ద్వారా సంక్షేమ పథకాల నగదు బ్యాంక్‌ ఖాతాల్లో జమచేసి ప్రభుత్వం ఆదుకుందని గుర్తుచేశారు. స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అనేక సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. తిరిగి ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ప్రతిఒక్కరూ ఫ్యాన్‌ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



48వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌ సీపీ శ్రేణులు



ఈతముక్కలలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఆళ్ల రవీంద్రరెడ్డి, వైఎస్సార్‌ సీపీ నాయకులు

వైఎస్సార్‌ సీపీ కార్యాలయం ప్రారంభం



వైఎస్సార్‌ సీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ఒంగోలు రూరల్‌: మండలంలోని కరవది ఎస్సీకాలనీ (మాదిగపల్లె)లో శనివారం వైఎస్సార్‌ సీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పార్టీ కరవది గ్రామ నాయకుడు, కరవది సొసైటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాదిగపల్లె వైఎస్సార్‌ సీపీ నాయకులు రాయపాటి సుబ్బారావు, యరజాని ఇజాక్, కూచిపూడి మోషే, కొల్లూరి సుందరావు, గద్దల ఆదిశేషు, శిగా కోటేశ్వరరావు, గద్దల సోమయ్య, యరజాని తిరుపాలు, గద్దల నెహేమ్య, కూచిపూడి ప్రసాద్, రాయపాటి వెంకటస్వామి, రాయపాటి అజయ్, గద్దల పేతురు, మరికొంత నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

జగన్‌ పాలనలోనే యాదవులకు సముచిత స్థానం

కొత్తపట్నం: సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలోనే యాదవులకు సముచిత స్థానం దక్కుతుందని యాదవ సంఘ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రావులపల్లి ధనలక్ష్మి అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కొత్తపట్నంలోని యాదవ సామాజికవర్గం గృహాలకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత యాదవులకు అమలు చేసిన పథకాల గురించి వివరించారు. ఒంగోలు నగరంలో మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి యాదవ భవనానికి 70 సెంట్ల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. యాదవులకు ఆరామక్షేత్రానికి స్థలం కేటాయించారని చెప్పారు. వైఎస్సార్‌ సీపీలో యాదవులకు సముచిత స్థానం ఇచ్చారన్నారు. యాదవులకు అనేక రకాల సేవలు చేసి బాలినేని మంచి పేరు తెచ్చుకున్నారని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. శ్రీకృష్ణ ఫ్రెండ్స్‌ క్లబ్‌ జిల్లా అధ్యక్షుడు కుట్టుబోయిన కోటి, దూళ్ల అప్పలరావు, మిరియం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ హాస్పిటల్లో కంటి శుక్లాలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్లు



డాక్టర్‌ కృష్ణారావు

ఒంగోలు టౌన్‌: నగరంలోని సుందరయ్యభవన్‌ రోడ్డులో గల కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ఆరోగ్య శ్రీ ద్వారా కంటి శుక్లాలకు ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నట్లు డాక్టర్‌ ఎం.కృష్ణారావు తెలిపారు. శనివారం హాస్పిటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ వైద్యశాలలో కంటికి సంబంధించిన అన్ని రకాల సమస్యలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అత్యంత ఆధునిక పరికరాలతో కార్పొరేట్‌ స్థాయిలో నాణ్యమైన వైద్యం చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఈహెచ్‌ఎస్‌ సౌకర్యం కూడా అందుబాటులో ఉందన్నారు. ఒంగోలు నగర ప్రజలతో పాటు జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కేంద్రియ విద్యాలయంలో పోస్టల్‌ బ్యాలెట్‌ ఓటింగ్‌

- పరిశీలించిన కలెక్టర్‌ దినేష్‌కుమార్‌



పొరుగు జిల్లా పోస్టల్‌ బ్యాలెట్‌ ఏర్పాటును పరిశీలిస్తున్న కలెక్టర్‌ దినేష్‌కుమార్‌

ఒంగోలు అర్బన్‌: పొరుగు జిల్లాలో ఓటు హక్కు ఉండి ప్రకాశంజిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పోస్టల్‌ బ్యాలెట్‌ ఓటు సదుపాయాన్ని కేంద్రియ విద్యాలయంలో ఏర్పాటు చేశారు. ఆ మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌ శనివారం రాత్రి విద్యాలయాన్ని పరిశీలించి ఓటు హక్కు వినియోగించుకునేందుకు జిల్లాల వారీగా నిర్దిష్టమైన తేదీలను ఖరారు చేశారు. నెల్లూరు జిల్లాలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు ఈ నెల 6వ తేదీ, బాపట్ల జిల్లాలో ఓటు ఉన్న వారు ఈ నెల 7వ తేదీ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. నెల్లూరు, బాపట్ల జిల్లాలు కాకుండా ఇతర జిల్లాల్లో ఓటు ఉండి ప్రస్తుతం మన జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు ఎప్పుడైనా ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. కలెక్టర్‌తో పాటు పోస్టల్‌ బ్యాలెట్‌ నోడల్‌ అధికారి విశ్వేశ్వరరావు, కేంద్రియ విద్యాలయం ప్రిన్సిపాల్‌ సూర్యప్రకాశరావు ఇతర అధికారులు ఉన్నారు.

ఒంగోలు పార్లమెంట్‌లోని అసెంబ్లీలకు అదనపు బ్యాలెట్‌ యూనిట్లు

ప్రకాశం భవనంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఒంగోలు పార్లమెంట్‌ నియోజకవర్గ పరిధిలో అసెంబ్లీలకు అదనపు బ్యాలెట్‌ యూనిట్లను ర్యాండమైజేషన్‌ ద్వారా పంపారు. ఒంగోలు పార్లమెంట్‌ నియోజకవర్గంలో 25 మంది అభ్యర్థులు పోటీలో ఉండటంతో అదనపు బ్యాలెట్‌లను ఏర్పాటు చేశారు. దీనిలో డీఆర్‌ఓ శ్రీలత, వైఎస్‌ఆర్‌ సీపీ ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, ఇతర పార్టీల ప్రతినిధులు రాజశేఖర్, రసూల్, కాలేషా, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రికి రూ.20 లక్షల సామగ్రి అందజేత



చీమకుర్తి సీహెచ్‌సీకి అందించిన సామగ్రి

చీమకుర్తి: మండలంలోని రామతీర్థంలో ఏపీ మిడ్‌వెస్ట్‌ గ్రానైట్‌ క్వారీ యాజమాన్యం చీమకుర్తిలోని ప్రభుత్వాస్పత్రికి శనివారం రూ.20 లక్షల విలువైన ఆస్పత్రి సామగ్రి అందించింది. కార్పొరేట్‌ సోషల్‌ రెస్పాన్సిబిలిటీ (సీఎస్‌ఆర్‌) కింద సామగ్రి అందించినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్‌ డాక్టర్‌ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆస్పత్రికి అందించిన సామగ్రిలో ఆపరేషన్‌ థియేటర్‌ లైట్లు–2, ఆపరేషన్‌ థియేటర్‌ టేబుల్స్‌–2, ఐసీయూ కాట్స్‌–4, ఫొటోథెరపీ యూనిట్‌–1, ట్రాలీలు–3, ఎగ్జామ్‌ టేబుల్స్‌–4, ఎక్స్‌రే బాక్సులు–6, ఎయిర్‌ కండిషన్స్‌–2, కంప్యూటర్లు–4, ప్రింటర్లు–2, రూ.3.50 లక్షల విలువ చేసే ఈఎన్‌టీ సామగ్రి, ఇతర సామగ్రి కలిపి ఇచ్చినట్లు వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. క్వారీ యాజమాన్యం తరఫున దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్‌ పాల్గొన్నారు.